17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 18 నవంబర్ 2023 పేజీలు 8




## స్వచ్ఛత వైపు

# మరో అడుగు

- మహిళల గౌరవాన్ని పెంచే పింక్ టాయిలెట్స్
- మహిళల కోసం, మహిళా చే నిర్వహించే టాయిలెట్స్
- బెంజ్ సర్కిల్ పింక్ టాయిలెట్స్ ప్రారంభం
- కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వివరాలు 2లో



మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనుల్లో..

# గణనీయమైన పురోగతి



- సముద్రంలో 2.075 కిలోమీటర్ల సౌత్ బ్రేక్ వాటర్ గోడ నిర్మాణంలో భాగంగా 1100 మీటర్లు ముందుకు
- కస్టమ్స్, సెక్యూరిటీ, ఫైర్ స్టేషన్, వేర్ హౌస్ భవనాలకు ఫైల్ ఫౌండేషన్ వర్క్ పూర్తి
- 60 ఎకరాల్లో గ్రౌండ్ ఇంప్రూవ్మెంట్ రిలేటెడ్ ఫైలింగ్ పనులు పూర్తి
- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వివరాలు 2లో



మహిళా పారిశ్రామిక వేత్తల

## పాత్ర కీలకం

మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోండి

ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ అదితిసింగ్

2

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

♦ మండలంలోనే "జగనన్నకు చెబుదాం" ♦ బంటుమిల్లిలో శుక్రవారం "జగనన్నకు చెబుదాం" నిర్వహించిన కలెక్టర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా మండలంలోనే మిగతా 2లో




అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కరమే

## జగనన్నకు చెబుదాం

జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు.

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడమే జగనన్నకు చెబుదాం లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. నందిగామ డివిజన్ పరిధిలోని వత్సవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలనుండి ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. మండలంలోని 27 గ్రామాల నుండి మిగతా 7లో...

# స్వచ్ఛత వైపు మరో అడుగు

### మహిళల గౌరవాన్ని పెంచే పింక్ టాయిలెట్స్

### మహిళల కోసం, మహిళా చే నిర్వహించే టాయిలెట్స్

### బెంజ్ సర్కిల్ పింక్ టాయిలెట్స్ ప్రారంభం

### కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మహిళల పట్ల గౌరవం ప్రదర్శిస్తూ వాళ్ల కోసం ప్రత్యేకంగా బెంజ్ సర్కిల్ దగ్గర నిర్మించిన పింక్ టాయిలెట్స్ను విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లో విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ దేవినేని అవినాష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా, సబ్ కలెక్టర్ అతిధి సింగ్, మహిళా కార్పొరేటర్లు –39 డివిజన్ కార్పొరేటర్ షహీన బేగం, 3వ డివిజన్ కార్పొరేటర్ ప్రవల్లిక, 2వ డివిజన్ కార్పొరేటర్ ఎ నిర్మల కుమారి పింకు టాలెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళల కోసం, మహిళా చే నిర్వహించేదే ఈ పింక్ టాయిలెట్స్ అని. చాలామంది మహిళలు, మహిళా ఉద్యోగస్తులు, ప్రయాణికులు కాలేజ్ విద్యార్థినిలు, బెంజ్ సర్కిల్ మార్గం వెంట ఎక్కువగా వెళ్తూ ఉంటారు కాబట్టి ఈ ప్రాంతంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఒక టాయిలెట్ ఏర్పాటు చేయటం వల్ల మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి సౌకర్యార్థం మరుగుదొడ్లు, చేంజింగ్ రూమ్, పాలిచ్చే తల్లులకు ఫీడింగ్ రూమ్, సానిటరీ వెండింగ్ మెషిన్ లో కేవలం ఐదు రూపాయలు పెడితే మూడు శానిటరీ నాప్కిన్స్ వచ్చే సదుపాయం కల్పిస్తూ, పింక్ టాయిలెట్స్ మహిళల కోసం ప్రత్యేకంగా ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. నవంబర్ 19న, ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ఈ మూడు రోజులు మరుగుదొడ్లకు వాటి వాడకం గురించి ప్రజలందరికీ తెలియజెప్పాలని ఉద్దేశంతో శుక్రవారం ఉదయం పింక్ టాయిలెట్స్ నీ ప్రారంభించామని మరో రెండు రోజులు కూడా మరుగుదొడ్లు వాడటానికి ప్రజలకు అవగాహన కల్పిస్తామని అందరినీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ తీసుకోవాలని లాబరేటరీలలో నీటి ప్రవాహం అడ్డం కలిగే ఎటువంటి మెటీరియల్ ని వెయ్యకూడదని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ దేవినేని అవినాష్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకించి ఒక టాయిలెట్ కల్పించడం అనేది ఒక మంచి ఆలోచనని, మహిళలు అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని బెంజ్ సర్కిల్ వంటి జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రదేశంలో ఇటువంటి పింక్ టాయిలెట్ ని నిర్మించడం ఎంతో ఉపయోగపడుతుందని, కమిషనర్ అభ్యర్థించినట్టు అందరినీ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నగరమయ్యే రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకించి ఒక టాయిలెట్స్ ని 20 లక్షల వ్యయంతో నిర్మించడం, వాళ్ళ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకించి రూములు గదులను కేటాయించటం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ మరుగుదొడ్ల వాడకం పట్ల అవగాహన కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ఎంతగానో తోడ్పడుతుందని దీనికి ప్రజలందరూ సహకరించాలని మరుగుదొడ్లను ఉపయోగించాలని బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయకూడదని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన మారిస్ స్టెల్ల కాలేజీ ఉపాధ్యాయురాలు స్వప్న, విద్యార్థినిలు, విజయవాడ నగర పాలక సంస్థ పింక్ టాయిలెట్స్ నిర్మించడం వల్లవాళ్ళకు చాల ఉపయోగపడుతుందని అందుకు వి.యం.సి కు కృతజ్ఞతలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కే.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి.రత్నావళి, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్, డి సి పి జుబిన్ సైరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏయస్ యన్ ప్రసాద్, చంద్ర శేఖర్ తో పాటు మారిస్ స్టెల్ల కాలేజీ ఉపాధ్యాయురాలు స్వప్న, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



### మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనుల్లో

# గణనీయమైన పురోగతి

**- 60 ఎకరాల్లో గ్రౌండ్ ఇంప్రూవ్మెంట్ రిలేటెడ్ ఫైలింగ్ పనులు పూర్తి**

**- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనుల్లో గణనీయమైన పురోగతి ప్రత్యక్షంగా కనపడుతున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ పి.రాజాబాబు, మాజీ మంత్రి మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని పోర్టు, మెగా నిర్మాణ సంస్థ అధికారులతో కలిసి పాల్గొన్నారు. మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనుల పురోగతి గురించి కలెక్టర్ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ మచిలీపట్నం పోర్టు పనులు ఎటువంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా కొనసాగుతున్నాయని, సముద్ర కెరటాలను అడ్డుకోవడానికి 2.075 కిలో మీటర్ల దక్షిణ బ్రేక్ వాటర్ గోడ నిర్మాణాల భాగంగా ఇప్పటికి 1 కిలోమీటర్ దూరం పూర్తి కాబడి మరో 100 మీటర్ల వరకు ముమ్ముందుకు సముద్రంలోనికి చొచ్చుకొని పోతుందన్నారు. మరోవైపు కస్టమ్స్, సెక్యూరిటీ, ఫైర్ స్టేషన్, వేర్ హౌసింగ్ తదితర భవనాలకు పునాది దశలో ఫైలింగ్ దశ పూర్తి కాబడి, 60 ఎకరాల్లో గ్రౌండ్ ఇంప్రూవ్మెంట్ రిలేటెడ్ ఫైలింగ్ పనులు పూర్తి కాబడినట్లు, అలాగే ఐదు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణంలో ఒక కిలోమీటర్ మార్గాన్ని పటిష్టంగా చదును చేసే ప్రక్రియ సైతం మొదలైందని కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. తర్వాత మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని) అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించిన నాటి నుండి 30 నెలల్లో పోర్టు పనులు పూర్తి చేయాల్సి ఉండగా, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనుల జోరు చూస్తుంటే, నిర్దేశించిన లక్ష్యాన్ని కంటే ముందుగా 24 నెలల్లోనే మచిలీపట్నం పోర్టు మొదటి దశ నిర్మాణం పూర్తి కానున్నట్లు అనుకూలమైన సంకేతం వెలువడుతుందన్నారు. 250 మంది టెక్నికల్ స్టాఫ్ ఇంజనీర్లు తదితర సాంకేతిక సిబ్బంది, సుమారు 700 మంది కార్మికులు మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి రేయంబగళ్ళు శ్రమిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్ని నాని తెలిపారు. ఈ సమావేశంలో మచిలీపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి దయాసాగర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యాశంకర్, చీఫ్ ఇంజనీర్ రాఘవరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవికె పల్లారావు, మెఘా ఇంజనీరింగ్ సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాఘవేంద్రరావు, రైట్ సంస్థ మేనేజర్ ఎంవిపి రవికుమార్, అసిస్టెంట్ మేనేజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామిక వేత్తల పాత్ర కీలకం



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆర్థిక సంస్కరణల అనంతరం దేశంలో మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. కకాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్ (కొవే) ఆధ్వర్యంలో నగరంలోని ఒక హోటల్లో శుక్రవారం జరిగిన మహిళా పారిశ్రామిక వేత్తల సత్కార కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదిగితే మరెంతోమంది మహిళలకు ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. తద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమే కాకుండా వారి వారి కుటుంబాలలోని సంతానం కూడా విద్యాధికులుగా తయారవుతారన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కిరణ్ మజుందార్ షా, ఇంద్రా నూయి వంటి సాధారణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మారిన తర్వాత దేశంలోనే అత్యంత శక్తివంతమైన మహిళలుగా ప్రసిద్ధి చెందారన్నారు. అటువంటి శక్తి కలిగిన మహిళలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో నిరంతరం వస్తున్న మార్పులను మహిళా పారిశ్రామిక వేత్తలు గుర్తించి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పరిశ్రమలు స్థాపిస్తే స్వల్ప కాలంలోనే విజయం సాధించవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా పారిశ్రామికవేత్తల ఆర్థిక అభివృద్ధికి ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నాయని, అటువంటి అంశాలను నిరంతరం అధ్యయనం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి వి ఆర్ విజయ రాఘవ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమల అభివృద్ధి కోసం సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఏపీ చాంబర్స్ ప్రెసిడెంట్ పొట్లూరు భాస్కరరావు మాట్లాడుతూ తమ ఛాంబర్ లో ఉన్న ఎన్నో అనుబంధ విభాగాలలో మహిళా పారిశ్రామికవేత్తల సమాఖ్య ఎంతో ఉత్తేజితంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలకు అవసరమైన వ్యాపార వ్యూహాలు, మార్కెటింగ్, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఎటువంటి ఉత్పత్తులు తయారు చేయాలనే అంశంపై నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. కోవే సంస్థ జాతీయ కార్యదర్శి దాసరి అపర్ణ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే దేశంలో ఆర్థిక అసమానతలు తొలగిపోతాయన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 125 మంది మహిళా పారిశ్రామికవేత్తలను ఈ వేదికపై సత్కరించడం మరింత మంది మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఇప్పటికీ దేశంలోని మారుమూల ప్రాంతాలలో మహిళలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమన్నారు. ప్రధానంగా గిరిజన ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఆయా ప్రాంతాలలో మహిళా పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో వివిధ రంగాలలో ప్రతిభా పాటవాలను చాటిన 125 మంది మహిళా పారిశ్రామికవేత్తలను సత్కరించారు. కార్యక్రమంలో కొవే ఇండియా చైర్ పర్సన్ పి. సౌదామిని, జాతీయ అధ్యక్షురాలు ఆలూరి లలిత, రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక ఇతరులతో సహా వ్యాపార, తయారీ రంగాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

అధికారులతో కలిసి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో ప్రతి బుధ, శుక్రవారాలలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బంటుమిల్లిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు, ఇదివరకు పెండింగ్లో ఉన్నవి క్రోడీకరించుకుని, వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి, అర్జీదారులతో నేరుగా మాట్లాడి, తగిన విచారణ నిర్వహించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని, ఫోటో తీసుకుని గ్రూప్ లో పోస్ట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో ప్రధానంగా తాగునీటి సమస్యపై ఎక్కువగా అర్జీలు అందాయన్నారు. బంటుమిల్లితోపాటు కృత్తివెన్ను మండలంలో కూడా ఇదే సమస్య ఉందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన బడ్జెట్ కేటాయించి ఫిల్టర్ బెడ్స్ మరమ్మతులు చేయించడం జరుగుతుందని అన్నారు. తాగునీటి చెరువులలో పూడిక తీసి నీటినిల్వ సామర్థ్యం పెంచాలన్నారు. వచ్చే వేసవిలో తాగునీటి సమస్య లేకుండా తాగునీటి చెరువులన్నీ ముందుగా నింపి ఇప్పటినుండి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ప్రతి దినం నివేదిక అందచేయాలని అన్నారు. జాతీయ రహదారి మార్గంలో కొందరు బడ్డీ కొట్లు ఏర్పాటు చేసుకుని రాకపోకలకు అంతరాయం కలిగిస్తు, వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని పోలీస్ రెవిన్యూ, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు, విద్యుత్ ఆదాకు చిట్కాలపై సిపిడిసిఎల్ ముద్రించిన గోడపత్రికలను జాయింట్ కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బందర్ ఆర్డీవో ఎం.వాణి, జిల్లా అధికారులు డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్,డీఎస్ఓ పార్వతి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జి గీతాబాయి, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, డి వై ఈవో యువి సుబ్బారావు, మండల ఎంపీపీ వెలివెల తారా శశి జ్యోత్స్న కృష్ణ, జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించిన బీసీల ద్రోహి జగన్



## మాజీ ఎమ్మెల్యే సౌమ్య

**నందిగామ, నవంబర్ 17, మేజర్ న్యూస్:** పట్టణం కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో విజయవాడ మాకినేని బసవపున్నయ్య ఫంక్షన్ హాల్‌లో ఈ రోజు జరుగుచున్న "బీసీల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్" కార్యక్రమానికి నందిగామ నియోజకకవర్గం నుంచి బయలుదేరిన జనసేన – తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నేతల వాహనాలను స్థానిక జనసేన – తెదేపా నేతలతో కలిసి జెండా ఊపి జనసేన తెదేపా బీసీ సెల్ నేతలతో కలిసి భారీ జనసందోహంతో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య జండా ఊపి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ బీసీ పారిశ్రామిక వేత్త జింకా వెంకటనరసయ్యను హత్య చేసి, యన బ్రైరైటీస్ గనిని దురాక్రమణ చేసిన తర్వాతే వై.ఎస్.కుటుంబ వైభోగం ప్రారంభమైంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్టీఆర్, చంద్రన్న 34% రిజర్వేషన్లు అమలు చేస్తే జగన్ రెడ్డి 24%కి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారు.టీడీపీ హయాంలో కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా 4 లక్షల మందికి రూ.3700 కోట్లు రుణాలుగా ఇస్తే.. 56 కార్పొరేషన్లు పెట్టిన జగన్ రెడ్డి బీసీలకు రూపాయి ఖర్చు చేయలేదు.ఏపీఐఐసీ, టీటీడీ, ఆర్టీసీ వంటి రాష్ట్ర స్థాయిలో ప్రముఖ సంస్థలకు చైర్మన్లుగా చంద్రన్న హయాంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉంటే.. ఇప్పుడు అన్నింటినీ సొంత వారితో నింపుకున్నారు.శ్రీకాళహస్తిలో నారాలోకేష్ పాదయాత్ర సమయంలో స్థానిక సమస్యలు చెప్పిన పాపానికి రజక వర్గానికి చెందిన మునిరాజమ్మ అనే మహిళను వేధించారు. టిఫిన్ షాపు ధ్వంసం చేశారు. శ్రీకాళహస్తి దేవాలయంలో సెక్యూరిటీగా విధులు నిర్వర్తిస్తున్న మునిరాజమ్మ భర్తను ఉద్యోగం తొలగించారు.వచ్చే ఎన్నికలలో బీసీలు అండగా ఉండి జనసేన తెలుగుదేశం పార్టీని గెలిపించడం తథ్యం..వైసీపీ పార్టీని రాష్ట్ర ప్రజానీకం మట్టుపెట్టటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## రహదారుల జాగ్రత్తలపై న్యాయవాదుల వినతి

**నందిగామ, నవంబర్ 17, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన కెవిఆర్ కళాశాల విశ్రాంత ఉపాధ్యాయులు, సూర్యదేవర సుబ్బారావు నందిగామ రైతు బజార్ దగ్గర టూ వీలర్ వలన ప్రమాదానికి గురై అకాల మరణం చెందడంతో న్యాయవాదులు సంఘీభావం తెలియజేశారు.నందిగామ పట్టణ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నందున, రోడ్లు విస్తరణ జరిగిన ప్రదేశంలో డివైడర్లు ఏర్పాటు చేయాలని,డ్రంకన్ డ్రైవ్ నిర్వహించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఓవర్ స్పీడ్ వెళ్లే వారికి ఫైన్ విధించాలని, తక్షణమే ప్రజల సౌకర్యార్థం కొరకు, ట్రాఫిక్ బోర్డులు, డివైడర్లు ఏర్పాటు చేసి, ప్రజల క్షేమం కొరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని నందిగామ న్యాయవాదులు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఏవోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు, కొమ్మినేని మౌళేశ్వరావు, సీనియర్ న్యాయవాది, చాట్రాగడ్డ రవికుమార్, బురగ మంగయ్యకస్తాల చరణ్, నూతక్కి తారా సింగ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## అనాసాగరంలో పర్యటించిన కమిషనర్ జయరాం



**నందిగామ, నవంబర్ 17, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో అనాసాగరంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు. హైవే వెంబడి ఉన్నటువంటి ఓపెన్ జిమ్ ను పరిశీలించారు. జిమ్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రముగా ఉంచాలని, ఎటువంటి వాహనములు అక్కడ నిలుపకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ అంతర్గత రోడ్లు శుభ్రం చేయించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కాలవలలో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు.దోమల నివారణకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.వార్డులో జరుగుచున్న డే ఫాగింగ్, దోమల మందు పిచికారిని పరిశీలించారు.అనంతరం వీధి దీపాల పనితీరు, మంచినీటి సరఫరా ప్రజలను గురించి అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలవల వెంట పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 30 గంటల నిరసన దీక్ష వాల్ పోస్టర్ విడుదల



**నందిగామ, నవంబర్ 17, మేజర్ న్యూస్:** 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయాలని స్థానిక రైతు పేట సిఆర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వాల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరి సుబ్బారావు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 20 21 తేదీలలో సత్వరమే కరువు నివారణ చర్యలు చేపట్టాలని, కృష్ణాజిల్లాల పునః పంపిణీ పై బిజెపి నాటకాన్ని బహిర్గతం చేయాలని కోరుతూ జరిగే 30 గంటల దీక్షను జయప్రదం చేయాల్సిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. కరువు కరువు కోరల్లో చిక్కుకున్న రైతాందాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి మండల కార్యదర్శి మన్నె హనుమంతరావు ఏఐవైఎఫ్ నాయకులు షేక్ మౌలాలి సాంబయ్య గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నీటిపారుదల సలహామండలి, వ్యవసాయ సలహామండలి సమావేశం

ఎన్టీఆర్ జిల్లా మేజర్ న్యూస్ : ఉమ్మడి కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నీటిపారుదల సలహామండలి, వ్యవసాయ సలహామండలి సమావేశం ఈ నెల 18వ తేదీ శనివారం ఉదయం 10.00 గంటలకు నగరంలోని "రైతు శిక్షణ కేంద్రం, నీటి పారుదల సర్కిల్ ఆవరణ" లో నిర్వహించడం జరుగుతుందని నీటి పారుదల సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ టి.జె. హెచ్. ప్రసాద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2023-24 నీటి విడుదల, నీటి వినియోగం, సలహా మండలి చైర్మన్ల అనుమతితో ఇతర విషయలపై చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశంలో నీటిపారుదల సలహా మండలి, వ్యవసాయ సలహామండలి చైర్మన్లైన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజ బాబు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని పర్యవేక్షక ఇంజనీర్ టి.జె.హెచ్. ప్రసాద్ బాబు ఆ ప్రకటనలో తెలిపారు.

### దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ ఆధ్వర్యంలో

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సామూహిక వ్రతాలు

**హనుమాన్ జంక్షన్, నవంబర్ 17, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ పుణ్య దంపతులచే ప్రతి నెల పూజా సామాగ్రి ఉచితంగా అందించి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా 19 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు వెంకటేశ్వరస్వామి స్వామి సామూహిక వ్రతాలను వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు తెలిపారు. ఈ సామూహికంగా నిర్వహించే స్వామి వారి వ్రతాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## దళితుల ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

**గన్నవరం, నవంబర్ 17, మేజర్ న్యూస్ :** గన్నవరం దళితవాడ అంబేద్కర్ పార్క్‌లో అంబేద్కర్ భవనము దళితవాడ కాలనీ వాసులకు అండగా ఉంటూ పెళ్ళిళ్ళకు ఫంక్షన్ల కు అంబేద్కర్ హాలుతో పాటుగా వంట సామాగ్రిని, కుర్చీలను, టేబుల్ బల్లలను వినియోగించుకొనేవారు. అప్పట్లో వర్షా కాలము వచ్చినప్పుడు హాలు మరింత ఉపయోగకరంగా ఉండేదని, ప్రస్తుతం అంబేద్కర్ హాల్ భవనము శిథిలావస్థకు చేరుతుందని పునర్నిర్మాణం చేపట్టాలని దళితవాడ పెద్దలందరి సమక్షంలో గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ కి వినతిపత్రాన్ని ఆందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ మోహన్ మాట్లాడుతూ దళితవాడ అంబేద్కర్ భవనము పునర్నిర్మాణం కొరకు మొదటి విడుత 12 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని, రెండవ విడతగా మరికొంత నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. వినతిపత్రాన్ని ఆందజేసిన వారిలో గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ తిరివిధి రంగరావు, ఎంపీటీసీ తిరివిధి రవి, గన్నవరం యమ్ ఈ యఫ్ అధ్యక్షులు బొకినాల కోటేశ్వరరావు, వల్లూరి చక్రవర్తి, తిరివిధి వినోదరావు, కలపాల బుల్లియ్య,రెటైర్డ్ ఆంధ్రబ్యాంక్ మేనేజర్ దేవరపల్లి జయరాజు, తిరివిధి నాని బాబు, తిరివిధి అంజయ్య, కోట జాన్ పొలిమెట్ల జయరాజు, జువ్వనపుడి విజయరాజు తదితరులు పాల్గొన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వంశీ మోహన్ కి దళితవాడ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేసారు.

## 30 గంటల దీక్ష జయప్రదం చేయండి



**గన్నవరం, నవంబర్ 17, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన 30 గంటల దీక్ష జయప్రదం చేయండి అని గన్నవారం నియోజక వర్గ కార్యదర్శి పెద్ది వాసుదేవరావు కోరారు.గన్నవారాం సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో 30 గంటల దీక్ష వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ జలాల పునర్వ పంపిణీ పై గెజిట్ నోటిఫికేషన్ రద్దు కోరుతూ, కరువు మండలలు గుర్తించి, కరువు సహాయ చర్యలు చేపట్టాలి. ఆంధ్ర ప్రదేశ్ భవిషత్ కోసం ఈ నెల 20, 21 తారీఖున విజయవాడలో జరిగే 30 గంటల నిరసన దీక్ష జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి పెద్ది వాసుదేవరావు, ఎస్టీయూ రాష్ట మాజీ అధ్యక్షులు పెద్ది వెంకటరత్నం, రైతు నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరావు,పట్టణకార్యదర్శి కాట్రగడ్డ రామ చంద్ర జోషి, కార్యవర్గ సభ్యులు కట్టవరపు విజయరావు, బండారు లక్ష్మయ్య, చాంగంటిపాటి వెంకటేశ్వరావు సభ్యులు శంకరవు, రేమల్లి రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



**మొవ్వ మేజర్ న్యూస్:** కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో మొవ్వ శాఖా గ్రంధాలయంలో శుక్రవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొవ్వ వివిఎస్ఆర్‌ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంధాల అధికారి టి కృష్ణకుమారి, డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధికారి డాక్టర్ శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.


**డాక్యుమెంట్ పోయినది**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామ శివారు మర్లపాలెంలోని డోర్ నెం. 16-55, సర్వే నెం. 220/2 0.02 సెంట్లు స్థల్దం దాఖల దస్తావేజులు నెం. 2489/2023 ద్వారా రిజిస్టర్ అయిన ఒరిజినల్ దస్తావేజులు కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామం నుండి గన్నవరం వస్తు ఉండగా మార్గ మధ్యలో దస్తావేజులు కవర్ సహాపోయినవి. సదరు దస్తావేజులు దొరికినయడల ఉంగుటూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో అప్పగిచ్చగలరు. అప్పజెప్పిన వారికి తగిన పారితోషికం ఇవ్వగలం.

ఇట్లు

**కుందేంటి యేసు బాబు,** తండ్రి. సాంబశివ రావు

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :7330625968.



## తూనికలు కొలతలు డిప్యూటీ కంట్రోలర్ ఆకస్మిక తనిఖీలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కృష్ణా జిల్లా లీగల్ మెట్రాలజీ తూనికలు కొలతలు డిప్యూటీ కంట్రోలర్ కృష్ణ చైతన్య మచిలీపట్నం రైతు బజార్‌లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎలక్ట్రానిక్ కాటాలను పరిశీలించిన అనంతరం కొనుగోలుదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కిరాణా, ఫ్రూట్ తదితర షాపుల్లో తనిఖీలు నిర్వహించగా షాప్ యాజమానులు ఎలక్ట్రానిక్ కాటాని సరైన పరిణామంలో ఉంచాలని పేర్కొన్నారు.

## 19 నుండి శ్రీ సత్య సాయి బాబా జన్మదినోత్సవ వేడుకలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 19 ఆదివారం నుంచి, 23 గురువారం వరకు, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 98వ జన్మదినోత్సవ వేడుకలు ఈడేపల్లి భగవాన్ సత్య సాయి బాబా వారి మందిరములో నిర్వ హిస్తున్నట్లు శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్, పోతుకుచి ఆంజనేయ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఈడేపల్లి బాబా మందిరంలో, జన్మదినోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వేదసమన్వయకర్త, జ్ఞానేశ్వర శర్మ, సేవాదళ సమన్వయకర్త, కూరాళ్ల అనిల్, గిరీష్ బాబు, శ్రీధర్, గంగాధర్ రావు, మహిళా సమన్వయకర్త, కాళికాదేవి పాల్గొన్నారు.

## మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు పట్టణంలో డాక్టరు వీరంకి రామ్మోహన్‌రావు మనవడు డా.పవన్ – డా. రాజీవి కుమారుడు రాజులపాటి చంద్ర శ్రేయాన్స్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కెఎన్‌హెచ్ బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్న సుమారు 40 మంది బాలురకు అవసరమైన నిత్యావసర సరుకులను అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ బాలురు, వార్డెన్ ప్రసాద్ డా.వీరంకి రాజీవి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ వీరంకి రామ్మోహన్ రావు కుటుంబ సభ్యులు గతంలో పలుమార్లు ఇలా అన్నదానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌లో ఫిజియోతెరపీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భవిత సెంటర్‌లో ఐ.ఇ.ఆర్.టి లు ఫిజియోతెరఫీ నిర్వహించారు. భవిత సెంటర్‌లో ప్రతి సోమవారం ఫిజియోతెరఫి నిర్వహించాల్సి ఉండగా దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని 13 వ తేది సోమవారం సెలవు దినం కావడంతో శుక్రవారం ఐ.ఇ.ఆర్.టి లు నాగ దుర్గ, నాగమణి లు 14 మంది చిన్నారులకు ఫిజియోతెరఫి నిర్వహించారు. భవిత కేంద్రాన్ని ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్య పర్యవేక్షించారు.

# టీడీపీ నేతలపై ధ్వజమెత్తిన వైసీపీ నేతలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గాంధీక్షేత్రంలో కుర్చోని మాట్లాడిన్నంత మాత్రాన గాంధేయవాధులు కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని టీడీపీ నేతలను వై.యస్.ఆర్.సి.పి అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం వైసీపీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు అనే వ్యక్తి ఏ రోజు కూడా గాంధేయవాధి అని చెప్పుకోలేదని, కిరాయి మర్డర్ చేసే మీరు మాత్రం గాంధేయవాధి అని చెప్పుకుంటూ తిరుగుతున్నారని రమేష్ ఎక్కడికి వెళ్ళినా హంగుఆర్భాటాలు లేకుండా సామాన్య వ్యక్తిగా వెలతాడుకానీ, ముందు 3 కార్లు, వెనుక 2 కార్లతో వెళ్ళే వ్యక్తి కాదని గన్‌మ్యాన్ సహాయం లేకుండా ఎక్కడికైనా ప్రజల వద్దకు వెళ్ళే ప్రజా నాయకుడే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అటువంటి వ్యక్తిని విమర్శించే ముందు మీరు మీ రాజకీయ జీవితాన్ని వెనక్కి తిరిగి చూసుకోవాలని వెంకటేశ్వరరావు అన్నారు. వైస్.ఎం.పి.పి దిడ్ల వెంకటేశ్వరరావు (కిరణ్) మాట్లాడుతూ హత్య కేసులో ఉన్న వారు గాంధీజీ వాదం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, గత 4 సంవత్సరాలుగా ప్రశాంతంగా ఉన్న దివిసీమలో అల్లర్లు సృష్టించాలనే ప్రయత్నిస్తుంది మీరు కాదా ? భార్య భర్తల మధ్య మనస్పర్ధలు వచ్చి దానిని సరిచేయమని పెద్ద మనిషి దగ్గరకు వెలితే వారి ఆస్థులు రాయించుకున్న వ్యక్తులు కూడా గాంధీజీ గురించి మాట్లాడుతున్నారంటే గాంధేయవాధానికే అర్ధం లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గాజుల జయగోపాల్ మాట్లాడుతూ ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబుకు వస్తున్న ప్రజాధారణను చూసి ఓర్వలేక ఇటువంటి నీచమైన చర్యలకు టీడీపీ నేతలు పాల్పడుతున్నారన్నారు. ప్రజాధారణ చూసి ఓర్వలేకే పార్టీ జెండాను తగులబెట్టడం, పార్టీ దిమ్మలను పడగొట్టడం వంటి నీచమైన చర్యలు చేయడం గాంధేయవాధులను అనిచెప్పుకు తిరుగుతున్న తెలుగుదేశం గాడ్సే వాదులకే దక్కుతుందన్నారు. టీడీపీ నేతలు చెప్పే మాటలు నమ్మడానికి ప్రజలు ఏమీ తెలివి తక్కువ వారు కాదని ఇటువంటి నీజమైన చర్యలకు పాల్పడేది కాకుండా మేమే చేశాం అని మా పై రుద్దడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎం.ఎల్.ఎ సింహాద్రి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సేవలు అందిస్తున్నారని మీ నాయకుడు కౌలు, కలకారులు అంటూ విదేశాలు తిరుగుతుంటారని ఈ విషయాలు నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసన్నారు. ఈ సమావేశంలో జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, లంకమ్మఅమ్మవారి దేవస్థాన చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు, ఎం.పి.టి.సి తోట గణేష్, మండల బిసి సెల్ అధ్యక్షులు సైకం నాగరాజు, అవనిగడ్డ సచివాలయ 1 కన్వీనర్ యంట్రపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి 18 రకాల ద్రవ్యాలతో మహాభిషేకం



**మచిలీపట్నం, మే జర్‌న్యూస్ :** పట్టణ ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలో శ్రీ హరి హరసుత అయ్య న్ అయ్యప్ప స్వామి వారి ఉపాలయంలో పట్టణ ఆర్య సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా నేతృత్వంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మండల పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు శ్రీ అయ్యప్ప స్వామి వారికి 18 రకముల ద్రవ్యములతో అత్యంత భక్తి శ్రద్ధలతో మహాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా 41 రోజులు పాటు శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రతిరోజు అభిషేకాలు జరుగుతాయి అని పట్టణ ఆర్య సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా తెలియజేశారు. అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు, జల్లూరి రాంబాబు కార్యదర్శి జవాజి నాగు కార్యవర్గ సభ్యులు కాలేపల్లి బంగారం, సభ్యులు తుమ్మలపల్లి సుధీర్, పాదుర్తి శీను, మామిడి ఆనంద్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు ఆలపాటి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి, కార్యవర్గ సభ్యులు కొల్లూరి అపర్ణ, కొల్లిపర గాయత్రి పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు ఎం.డి.ఓ ఎం.మరియాదేవి, ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్యలు శిక్షణ ఇచ్చారు. అవనిగడ్డ, అశ్వరావుపాలెం పరిధిలోని వాలంటీర్లకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి శిక్షణ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, పి.ఇ.టి లు ఎం ఉదయ్ కుమార్, ఎస్ శ్రీకాంత్, ఎ భాను ప్రకాష్, వీరకుమార్ లు పాల్గొని క్రీడా మైదానంలో కబాడ్డీ, కో కో, క్రికెట్, వాలీబాల్, బ్యాట్‌మెంటేన్ లలో శిక్షణ ఇచ్చారు.



## విద్యార్ధులకు పుస్తక పఠనం అవగాహన

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విద్యార్ధులకు పుస్తక పఠనంపై అవగాహన నిర్వహించారు. 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు అయిన శుక్రవారం కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 8,9 తరగతులు విద్యార్ధులకు వ్యాసరచన పోటీలను పుస్తక పఠనం ఆవశ్యకతపై నిర్వహించారు. గ్రేడ్ 1 గ్రంథాలయ అధికారి జి ప్రభుదాసు ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో ముఖ్య అతిధిగా ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి, డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్‌లు కవి సమ్మేళనాలు, సెమినార్లు నిర్వహించగా కవయిత్రి సింహాద్రి పద్మ, కె చంద్రశేఖర రావు వారి సందేశాలను ఇచ్చారు. ఎన్.ఆర్.ఐ వికాస్ విద్యా సంస్థల ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది ఎన్.వి నాగార్జున, షహీనా పర్యవేక్షించగా గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రద్దు చేసి పధకాలు అమలు చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎస్.సి కార్పొరేషన్‌లో రద్దు చేసిన 26 పధకాలను వెంటనే అమలు చేయాలంటూ బి.జె.పి ఆద్వర్యంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం శాసనసభ్యులు రమేష్ బాబు కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు బిజెపి ఎస్.సి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ న్యాయకత్వంలో ఎస్.సి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాట్రగడ్డ రాజశేఖర్ ఆద్వర్యంలో రమేష్ బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ఎస్.సి ల అభివృద్ధి సంక్షేమం గురించి అసెంబ్లీల్లో మా వాణి వినిపించాలని మా నిధులను మాకే ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ కన్వీనర్ యండకుదురు రాజేంద్ర, కో కన్వీనర్ తుంగల గిరి, అవనిగడ్డ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మీ, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు సనకా ప్రశాంత్, అవనిగడ్డ మండల పార్టీ ఉపాధ్యక్షులు మునగాల బాలకృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పుట్టల వద్ద బారులు తీరిన భక్తులు










**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భక్తి శ్రద్ధలతో భక్తులు నాగుల చవితి వేడుకలను జరుపుకున్నారు. శుక్రవారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగేంద్రస్వామి వారి పుట్టల వద్ద పాలు పోసి పూజలు నిర్వహించేందుకు భక్తులు బారులు తీరారు. మండల వ్యాప్తంగా ఉన్న పుట్టల వద్ద ఆ యా గ్రామాల ప్రజలు పుట్టలో పాలు పోసేందుకు వేకువ జామునే ఆలయాలకు పుట్టల వద్దకు చేరుకుని బారులు తీరి భక్తి శ్రద్ధలతో పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. వారి వారి అంశాలు దినదినాభివృద్ధి చెందుతూ పిల్లా పాపలతో సుఖసంతోషాలతో సుఖజీవనం గడిపేలా దీవించాలని భక్తులు కోరుకున్నారు. అవనిగడ్డలోని మండలీపురం, కొత్తపేట రోడ్డు, 2 వ వార్డు, 4 వవార్డులోని శివాలయం, పుట్ట శ్రీను స్వామి ఆలయం వద్ద, 6,9 వార్డులలోని పుట్టల వద్ద పాలు పోసేందుకు భక్తులు వేచి ఉంచాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మండల పరిధిలోని పులిగడ్డ, అశ్వరావుపాలెం, మోదుమూడి, రామకోటిపురం, రామచంద్రాపురం, దక్షిణ చిరువోల్లంక, పాత ఎడ్లంక, వేకనూరు, తుంగలవారిపాలెం గ్రామాల్లోని భక్తులు వేకువ జామునే కృష్ణానదిలో పుణ్యస్థానాలు ఆచరించి పుట్టలో పాలుపోసి మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేషంగ అలంకరించారు. 4 వ వార్డులోని పుట్ట శ్రీను ఆలయం వద్ద వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు దేవాలయాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వార్ల దర్శించుకుని తీర్ధప్రసాదాలను స్వీకరించారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

## పుట్టల వద్ద బారులు తీరిన మహిళలు





**నందిగామ, నవంబర్ 17, మేజర్ న్యూస్:** మండలంలో నాగుల చవితి పర్వదినాన్ని ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధతో ఘనంగా నిర్వహించారు, శుక్రవారం తెల్లవారుజాము నుండి పుణ్య స్థానాలచరించిన భక్తులు పల్లెలలోని పుట్టల వద్ద బారులు తీరి పసుపు కుంకుమ ఆవుపాలు పోసి ముక్కుబడులు తీర్చుకున్నారు. నాగేంద్ర స్వామి పుట్ట వద్ద చిన్నారులకు పలువురు చెవి పోగులు కుట్టించుకుని పూజలు చేశారు. కంచల మున్నేటి తీరాన గల అనంత శేష వాసుకి దేవాలయంలో స్వామివారికి ఆవుపాలతో అభిషేకాలు విశేష అర్చనలు పూజలు జరిగాయి, స్థానిక దాసాంజనేయ స్వామి దేవాలయంలో నాగేంద్ర స్వామి ప్రతిమలకు అర్చక స్వాములు దివి వెంకటరత్నమాచార్యులు, ఆదోక్ష జాచార్యుల వేదమంత్రచార నడుమ నాగమయ్య ప్రతిమలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు,భక్తులు ఉపవాస దీక్షలతో నాగేంద్ర స్వామికి పూజలు నిర్వహించారు.



# అన్న సమారాధనలో..

## గోపు సత్య నారాయణ

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శుక్రవారం నాగుల చవితి సందర్భంగా కానూరు గ్రామంలో పూజలు ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి పురస్కరించుకుని గ్రామంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగుల చవితి పూజలు నిర్వహించరని నాగేంద్ర స్వామి ప్రజలందరిని చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నాగుల చవితికి పోటెత్తిన భక్తులు

## భక్తులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రించిన స్థానిక పోలీసులు







**కంచికచర్ల నవంబర్ 17 మేజర్ న్యూస్ :** స్థానిక జుజ్జూరు రోడ్డులో శ్రీ నాగేంద్ర స్వామి పుట్ట ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం నాగులచవితి సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుండి పెద్ద ఎత్తున బారులు తీరారు. భక్తులు పుట్టలో పాలు పోసి నాగేంద్ర స్వామి ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం ప్రాంగణంలో పాలు పొంగళ్ళు, చిన్న పిల్లలకు చెవులు కుట్టించడం, తలనీలాలు స్వామి వారి కి సమర్పించి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో భక్తులు ఇబ్బంది పడకుండా స్థానిక ఎస్ ఐ సుబ్రహ్మణ్యం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఇబ్బంది కలుగకుండా జుజ్జుర్ రోడ్ లోనూ గుడి ప్రాంగణంలో పోలీస్ సిబ్బందిచే భద్రత ఏర్పాట్లు చేశారు.పోలీసు సిబ్బంది భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా వరుస క్రమంలో పంపిస్తు ఇబ్బందులు తలెత్తకుండా విధులు నిర్వహించారు. వాహనాల రాకపోకలకు అంతరాయంకలగకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ నిర్వహకులు భక్తులు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## 62వ డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శిగా బొల్లెద్దుల రవిచంద్ర

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** సింగ్ నగర్ టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు చేతిలో మీదుగా సెంట్రల్ నియోజకవర్గ 62వ డివిజన్ ప్రధాన కార్యదర్శి గా బొల్లెద్దుల రవిచంద్రను నియమించి, బోండా ఉమామహేశ్వరరావు శాలువ కప్పి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ పనిచేసేవారిని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు గుర్తింపు ఇవ్వడం, వారికి పదవులను ఇవ్వటం తెలుగుదేశం పార్టీలో ఆనవాయితీగా వస్తున్నదని, బొల్లెద్దుల రవిచంద్ర పార్టీ ఎదుగుదలకి, పార్టీ కార్యక్రమాలకి, పార్టీ నిర్మాణానికి కూడా సేవలను అందిస్తున్న నేపథ్యంలో, అతని సేవలను గుర్తించి, తెలుగుదేశం పార్టీ 62వ డివిజన్ ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగినదని తెలిపారు. ఏదైతే ఈ జగన్మోహన్ రెడ్డి 4 సంవత్సరాల 8నెలల పరిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారు పడుతున్న ఇబ్బందులను తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని మరిచి పోయి, ప్రజా విధ్వంసకర విధానాలతో ముందుకెళ్తుందని,2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించి,ప్రతి ఏడాది జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అనేకసార్లు హామీ ఇచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చినాక ఆ హామీలను గాలికి వదిలేసారని,తప్పకుండా కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందని, పదవులు తీసుకోవడమే కాకుండా, ప్రతి ఒక్కరూ పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని బొండా ఉమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు,ఘంటా కృష్ణమోహన్, డివిజన్ ఇంచార్జి పైడి శ్రీను, డివిజన్ అధ్యక్షులు తొట్టెంపూడి ఉదయ శంకర్,బెజ్జం జయపాల్,సాయి, రౌతు మంగరాజు, గోసుల రవి, విజయ్, గుండ్లపాక శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గయాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్యార్మీ మహోత్సవం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** గ్యార్మి వేడుకల సందర్భంగా శుక్రవారం సాయంత్రం భవానిపురంలోని మసీదే రజా వీధిలోని మసీదు వద్ద నుంచి ఐజా గ్రూప్ చైర్మన్, జనసేన నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) ఆధ్వర్యంలో గ్యార్మి ఊరేగింపు నిర్వహించారు . ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ ఏక్యూ రజా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా క్రమం తప్పకుండా గ్యార్మి మహోత్సవాలను నిర్వహిస్తున్నామని, నేడు 17వ గ్యార్మి మహోత్సవం వైభవంగా నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఐజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్, సారిపల్లి రాధాకృష్ణ, చిన్న సుబ్బయ్య, జనసేన మైనార్టీ నాయకులు కమాల్ అలీ, ఫిరోజ్ ,మహమూద్, ఇస్మాయిల్, మన్సూ ర్, ముస్సు , మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మట్టి తవ్వకాలపై పోలీసులు ఉక్కుపాదం



### ఓబులాపురంలో జేసీబీతో సహా ఆరు ట్రాక్టర్లు స్వాధీనం

**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** రెడ్డిగూడెం మండలం ఓబులాపురంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ మట్ట తవ్వకాలకు పాల్పడుతున్న మట్టి మాఫీయాదారులు, వారి వాహనాలపై మైలవరం సిఐ డీకే మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రెడ్డిగూడెం ఎస్సై శ్రీను ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా రెడ్డిగూడెం మండలం ఓబులాపురం గ్రామంలోని నాగసారిపాటి చెరువులో శుక్రవారం అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నరన్నా సమాచారం తెలుసుకున్న సీఐ డీకే మోహన్‌రెడ్డి వెంటనే సమాచారాన్ని స్థానిక ఎస్సై శ్రీనుకు అందజేశారు. సిబ్బందితో వెళ్లి మట్టి తవ్వకాలకు వినియోగిస్తున్న ఒక జేసీబీతో పాటు అక్రమ మట్టిని తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను రెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ మట్టి తవ్వకాలపై మైలవరం సిఐ మోహన్‌రెడ్డి, ఎస్‌ఐ శ్రీనుఉక్కుపాదంతో సమాచారం తెలుసుకున్న మట్టి మాఫీయాదారుల్లో ఆందోళన మొదలైంది. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో రెడ్డిగూడెం మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జరిపి ట్రాక్టర్లకు టేపు రికార్డు సౌండ్‌తో తరలించడంపై కూడా పలువిమర్శలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో మైలవరం సిఐ మోహన్‌రెడ్డి, అక్రమ మాఫీయాదారులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం పట్ల రెడ్డిగూడెం మండల ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే రమణగా ఓబులాపురంలో అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీను తెలిపారు. ఓబులాపురం మట్టి తవ్వకాలకు సంబంధించి రెవెన్యూ అధికారులు స్పందించారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు





**గన్నవరం, నవంబరు 17, మేజర్ న్యూస్ :** గన్నవరంలో ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. రాయ్ నగర్ జాతీయ రహదారి నుండి నవోదయ కోచింగ్ సెంటర్ వరకు, తిరుచేటి బాల స్వామి ఇంటి నుండి గ్లోబల్ కాలేజ్ వరకు 22 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ కు శంకుస్థాపన చేశారు. బుద్దవరం రోడ్ లోని గౌడ పేటలో 8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ కు శంఖుస్థాపన చేశారు. సుబ్బారావు నగర్‌లోని మల్లికార్జున స్కూల్ నుండి రాజీవ్ కాలనీ ఎస్ టి బి ఎల్ విజయ దుర్గా అపార్ట్‌మెంట్ వరకు 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ను ప్రారంభించారు. దావాజిగూడెంలోని పామర్తినగర్ చర్చ్ నుండి షేక్ నూర్జహాన్ ఇంటి వరకు 6 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ని ప్రారంభించారు. దావాజిగూడెంలోని పామర్తినగర్ నుండి జాతీయ రహదారి వరకు వడ్లమూడి అరుణ కిరణ్ ఇంటి నుండి సాల వెంకటేశ్వరరావు ఇంటి వరకు 8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ని ప్రారంభించారు. దావాజిగూడెంలోని జడ్పీ హైస్కూల్ వద్ద గన్నవరం నుండి పుట్టగుంట వయా ఉంగుటూరు రహదారి వరకు 20.690 కిలోమీటర్ల మేర విస్తరించడం, బలోపేతం చేయడం కోసం 35 కోట్ల నిధులతో నిర్మించనున్న రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యమం లో ఎంపీపీ అనగాని రవి, జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజ కుమారి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నీలం బాలు, పడమట సురేష్, కైలే శివకుమార్, పడమట నాగరాజు, జలసూత్రం రామ్మోహన్, కొల్లి రాజశేఖర్, లుక్కా ప్రసాద్, కూరేటి అరుణ కుమారి, చిమట శ్రీను, మన్నే సుందరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులు, పార్టీ సానుభూతి పరులు పాల్గొని విజయవంతం చేశారు.

# వత్సవాయి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



**వత్సవాయి నవంబర్ 17 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ని కలిసిన వత్సవాయి సిపిఎం మండల కమిటీ బృందం. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఆ వినతి పత్రంలో ఉన్న విషయాలు వివరిస్తూ మన మండలం వ్యవసాయ ఆధారిత మండలం కాబట్టి ప్రధానంగా వర్షాలు తక్కువ కురవడం, సాగర్ నీరు రాకపోవడం వల్ల వందలాది ఎకరాల భూమి బీడుభూములుగా మారినాయి పశువులకు, త్రాగడానికి అవసరమైన నీరు లేకపోవడం వల్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రజలకు తక్షణ కరువు సహాయాన్ని అందించాలి అని కలెక్టర్ ని కోరాం అన్నారు. వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలలో ఉన్న దాదాపు ఇరవై ఆరు వేల ఎకరాలకు నీరు అందించే పోలంపల్లి వద్ద ఉన్న మున్నేరు ప్రాజెక్ట్ కు గండ్లు పడ్డాయి, ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మించి ఆయకట్టు రైతులను ఆదుకోవాలి. ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ అంతరాష్ట్ర రహదారిగా ఉన్న లింగాల గ్రామం వద్ద మునేటి కావేజ్ పై ఉన్న రోడ్డు ఇటీవల వచ్చిన వరదలకు కావేజ్ పై రోడ్డు కొట్టుకుపోయి ప్రజలు ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి మునేరు పై నూతన బ్రిడ్జి ని నిర్మించాలని ఆయన్ని కోరారు. వత్సవాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు డాక్టర్ని మెడికల్ సిబ్బందిని నియమించాలని కోరారు. మండల కేంద్రంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది పాత పైప్ లైన్ ద్వారా నీరు సక్రమంగా అందడం లేదు, లింగాల మున్నేరు నుండి వత్సవాయి కి నూతన పైప్ లైన్ వేశారు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణా నికి అనుమతులు మంజూరు అయ్యాయి, కానీ పనులు ప్రారంభించలేదు వెంటనే పనులు ప్రారంభించి వత్సవాయి, దబ్బాకుపల్లి గ్రామాల ప్రజలకు మంచి నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి టి.రమేష్, జిల్లా నాయకులు సిహెచ్. హనుమంతరావు మండల కమిటీ సభ్యులు బి.రాము, కె.కొండయ్య, వై. వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో నిర్వహించారు. కృష్ణాజిల్లాకు సంబంధించి డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ నిధులు ప్రస్తుతం రు. 32.45 కోట్లు అందు బాటులో ఉన్నాయని, ఈ నిధుల నుండి కృష్ణాజిల్లాలో ప్రతి నియోజకవర్గానికి రు.3 కోట్ల చొప్పున కేటాయించుటకు ఈ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆయా నియోజకవర్గాల్లో ట్రస్ట్ నిబంధనలకు లోబడి అత్యవసర ప్రాధాన్యత గల అభివృద్ధి పనులు చేపట్టుటకు సంబంధిత శాస నసభ్యుల వారి ఆమోదం పొంది, వెంటనే ప్రతిపాదనలు పంపాలని వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉమ్మడి కృష్ణ జిల్లాలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధుల నుండి వివిధ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేపట్టుటకు ఇదివరకే కేటాయించబడిన రు. 19 కోట్ల రూపాయల పనులు నిర్దేశించిన సమయంలో చేపట్టనందున (ఎగ్జిక్యూట్) ఆ పనులను రద్దు చేయుటకు ఈ సమావేశంలో నిర్ణయించినట్లు, ఈ విషయం మినిట్స్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తొలుత జిల్లా గనుల భూగర్భ శాఖాధి కారి టీ. కొండారెడ్డి డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ నిధులు కేటాయించే పాలసీ విధానం సమావేశంలో వివరించారు. ఈ సమా వేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, బందరు, పెనమలూరు, అవనిగడ్డ శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య కొలుసు పార్థసారథి, సింహాద్రి రమేష్ బాబు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సమాజాభివృద్ధికి సోపానాలే గ్రంథాలయాలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం అంతర్జాతీయ గుర్తింపు పొందిన సాహిత్య సంస్థ ఆంధ్ర సారస్వత సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఉపాధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి సోపా నాలే గ్రంథాలయాలని పేర్కొన్నారు. గ్రంథాలయాలు వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో జరగటం అభినందనీయమని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను గ్రంథాలయాల కి అలవాటు చేయాలని బాలాజీ సూచించారు. లేడీ యాంప్తిల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐనంపూడి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ప్రతి విద్యార్థి తన విద్యాభ్యసన కాలంలో గ్రంథాల యాలను ఉపయోగించుకొని తమ విద్యాభివృద్ధికి బీజాలు వేసుకోవాలని అన్నారు. ప్రభుత్వపరంగా గ్రంథాలయాల అభివృద్ధికి నిధుల కేటాయింపు జరుగుతోందన్నారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి మేడిశెట్టి యోగేశ్వరరావు గ్రంథాలయాల ప్రాముఖ్యతపై స్వీయ కవితలను చదివి సభ్యులను అలరించారు. మరొక ఆత్మీయ అతిథి సీనియర్ పాత్రికేయు లు ఉమ్మిటి విద్యాధర్ మాట్లాడుతూ ఎన్నో భాషల సంగమంగా గ్రంథాల యాలు విరాజిల్లుతున్నాయని భాషాభివృద్ధికి విజ్ఞానాభివృద్ధికి కూడా గ్రంథాల యం నెలవని అన్నారు. సభానంతరం అంబటిపూడి సుబ్రహ్మణ్యం సాహిత్యం క్విజ్ ను నిర్వహించారు. క్విజ్ లో మచిలీపట్నంలోని వివిధ సాహిత్య సంస్థల ప్రతినిధులు కారుమూరి రాజేంద్రప్రసాద్, చలసాని పార్థసారథి, కొల్లూరి రామమోహనరావు, భవిష్య, అప్పినేడి పోతురాజు పాల్గొన్నారు. క్విజ్ లో గెలుపొందిన విజేతలకు ఆంధ్ర సారస్వత సమితి బహుమతులను అందజేశా రు. ఈ కార్యక్రమంలో న్యాయవాద నిపుణులు కొట్టె రఘురాం, ప్రభాకర రావు, రమణారావు,అడపా మురళి, సువర్ణ రాజు,కమ్మిలి విజయకుమార్, జొన్నల నాగరాజు, లావణ్య, శరణ్య, వన్నెంరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడమే జగనన్నకు చెబుదాం

(మొదటిపేజీ తరువాయి)



135 అర్జీలు వచ్చా యన్నారు. వీటిలో ఎక్కువగా పట్టాదారు పా సుపుస్తకాల మంజూరు., అడం గల్ పేర్ల సవరణ, సర్వే నంబర్లల లో తప్పులను సరిచేయాలని కో రుతూ అర్జీలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజలు ఎదురుకుంటున్న స మస్యలకు మెరుగైన పరిష్కారం చూపి వారిలో సంపృప్తి స్థాయి పెంచేందుకు ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించాలన్నదే జగన్నకు చెబుదాం కార్యక్రమ లక్ష్యమ న్నారు. మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం వల్ల అక్కడికక్కడే సమస్య లు పరిష్కారం అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో నమోదైన అర్జీలను సం బంధిత శాఖల అధికారులు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించే విధంగా ఆదేశించడం జరిగిందని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. రజకులు, కాపులు, హిం దూ శ్మశాన వాటికల అభివృద్ధి, మోడల్ కాలనీలో సీసీ రోడ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో తాగునీటి సదుపాయం, అమ్మిరెడ్డి చెరువును అభివృద్ధి చేయా లని కోరుతూ సర్పంచ్ భూక్యా సీతమ్మ వినతిపత్రం అందించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ సర్పంచ్ సీతమ్మను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్క రించారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సాయాన్ని అం దించాలని, పోలంపల్లి డ్యామ్‌కు పడిన గండ్లును తక్షణమే పూడ్చి రైతులను ఆదుకోవాలని, లింగాల వద్ద మునేటిపై ఉన్న వంతెనకు శాశ్వత పరిష్కారం కోరుతూ పలువురు అర్జీలు అందించారు. అనంతరం దుబ్బాకుపల్లి గ్రామం లో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీని పరిశీలించి పనులు వేగవంతంగా జరగడం పట్ల సంతృప్తి వ్యక్తంచేస్తూ లబ్దిదారులు త్వరితగతిన గృహప్రవేశాలు చేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కొట్టే నగేష్‌ను కలెక్టర్ కోరారు. జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్వహించిన కంటి పరీక్షలలో గుర్తించిన 85 మందికి కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం కాగా వీరిని పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జా యింట్ కలెక్టర్ డా.సంపత్ కుమార్, నందిగామ ఆర్డీవో సాయిబాబా, డీఎం హెచ్వో డా. యం.సుహాసిని, డీఆర్డీఏ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు



**గన్నవరం, నవంబరు 17, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రంథా లయాల్లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయంలో కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు జరిగాయి. ఈ సందర్భంగా వికేఆర్ కళాశాల విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు శాయోజరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాల యాలని చెప్పారు. స్వాతంత్ర్యానికి పూర్వమే గ్రంథాలయ ఉద్య మం పెద్ద ఎత్తున జరిగిందన్నారు. ప్రజలను విజ్ఞానవంతులుగా చేయడమే కాక ఆనాడు స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని అందరిలో పెంపొందించడానికి కీలక పాత్ర పోషించాయన్నారు. అయ్యంకి వెంకటరమణయ్య. సూరి వెంకట నరసింహా శాస్త్రి తదితరులు రాష్ట్రమంతా తిరిగి గ్రంథాలయాల స్థాపనకు ప్రజలను ఉత్సాహపరిచారని వివరించారు. గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు అధ్యక్షత వహించిన కార్యక్రమాల్లో విశ్రాంత అధ్యాపకులు గన్నే వెం కట్రావు గ్రంథాల య ఇన్చార్జి డి.బాబూరావు, ధర్మారావు, బిడిసీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.




### జగనన్న సురక్ష కార్యక్రమంలో

## 85 మందికి కంటి శుక్లాల ఆపరేషన్

**వత్సవాయి నవంబర్ 17 మేజర్ న్యూస్ :** మండలంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నందు జగనన్న సురక్ష కార్యక్రమం డా. ఎస్. సుష్మా ప్రియదర్శిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల నుండి కంటి పరీక్షలకు వచ్చిన వారికీ శంకర్ కంటి ఆసుపత్రి పెదకాకాని వారు పరీక్షలు చేయగా 85మంది కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం అయిందని తెలిపారు. వారిని ప్రత్యేక బస్సుల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ జండా ఊపి వారిని కంటి ఆసుపత్రికి తరలించరని ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిఎం హెచ్ఓ సుహాసిని,డా. ఎం.అర్లిదా బేగం, జడ్పిటిసి యేశపో గు దేవమణి, ఎంపిపి కొలుసు రమాదేవి, వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లు, సర్పంచ్ భూక్యా సీతమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష, తహసీల్దార్ పి. వైకుంఠరావు, ఇంచార్జి ఎంపిడిఓ రాజు మండల రెవిన్యూ సిబ్బంది, మండల అభివృద్ధి సిబ్బంది, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్లు, గ్రామ ప్రజల పాల్గొన్నారు అని ఆమె తెలిపారు.

## అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువ



**జగ్గయ్యపేట నవంబర్ 17 మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో వైసిపి నాయ కుడు చేసిన అభివృద్ధి కంటే వారి కుటుంబ సభ్యుల ద్వారా జరిగిన అవి నీతి ఎక్కువగా ఉందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వంలో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని చెబుతున్న నాయ కులకు శ్రీరాం రాజగోపాల్ సవాల్ విసిరారు. నియోజకవర్గం అభివృద్ధి కంటే వారి కుటుంబ సభ్యులు మైనింగ్, ల్యాండ్ కబ్జాలు, సాండ్ , అక్రమ మద్యం, తదితర అక్రమ వ్యాపా రాల ద్వారా చేసిన అక్రమ సంపాదన ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికారుల అధికారాలను నిర్వీర్యం చేసి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. వైసీపీ నాయకుల అక్రమ సంపాదనతో ఎన్నికల్లో భారీ స్థాయిలో మద్యం, నోటు, అనేక ప్రభావాలకు ఓటర్లను ప్రభావితం చేసి మళ్లీ అధికారాన్ని చేపట్టాలని నాయకులు ప్రయ త్నాలు చేస్తున్నారని అన్నారు. కానీ నియోజకవర్గ ప్రజలు నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని చూస్తూనే ఉన్నారని తప్పకుండా తెలుగుదేశం పా ర్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా నరసింహారావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ఋణాలకు ధరఖాస్తు చేసుకోండి

**విజయవాడ,మేజర్ న్యూస్ :** గ్రామీణ పట్టణ ప్రాంతాలలో సాంప్రదాయిక చేతి వృత్తి కార్మికులకు హస్తకళల నిపుణులకు స్కిల్ నైపుణ్యాభివృద్ధి, పరికరా ల కొనుగోలుకు ఆర్థిక సాయం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఋణాల మంజూరుకు అర్హులైన లబ్దిదారులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు. వడ్రంగులు, సుత్తులు, తాళాలు, బంగారం పని, తాపి, దర్జి, మొ దలగు చేతి వృత్తి కార్మికులకు ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద 5 శాతం వడ్డీ రేటుతో 3 లక్షల వరకు బ్యాంకుల నుండి రుణ సహాయం అందించడం జరుగుతుందన్నారు. విశ్వకర్మ యోజన పథకం కిం ద ఆర్థిక సహాయం పొందేందుకు కనీసం 18 సంవత్సరాల వయసు నిండి ఉండాలన్నారు. ఇప్పటికే పి.యం.ఈ.జి.పి., పి.యం. స్వానిధి, పియం ముద్ర వంటి ఋణాలను పొందిన వారికి ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం వర్తించదన్నారు. రుణాలను పొంది తిరిగి చెల్లించిన వారిని అర్హు లుగా పరిగణించడం జరుగుతుందన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే పథకం వర్తిస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంభ సభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్ బుక్, చిరునామ ధృవీకరణ పాత్రం, రేషన్‌కార్డుతో పాటు ఇతర ప్రభుత్వం అమోదం పొందిన డాక్యుమెంట్‌లు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నెంబరు వంటివి జత చేసి ధరఖాస్తులను pmviswakarma.gov.in ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నా రు. ఇతర వివరాలకు ఓ. హేమచంద్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ వారి కార్యాలయంలో గల కామన్ సర్వీస్ సెంటర్స్, వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కలెక్టర్ డిల్లీరావు ఆ ప్రకటనలో తెలిపారు.





# స్పేస్ గురించి అభ్యసించటం అరుదైన విషయం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య పాఠశాల మొగల్రాజపురం శాఖలో పి. బి.సిద్దార్థ కాలేజ్ భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి. శ్రీనివాస కృష్ణ విద్యార్థులకు నాసా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతమైన స్పేస్ గురించి అభ్యసించటం అరుదైన విషయమని, అందులో ప్రాజెక్ట్ చేయడం ఇంకా విశేషమని అన్నారు. ఈ విధంగా విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్య గొప్పతనాన్ని, బహుముఖ ప్రజ్ఞను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ జి. యమ్. మురళీకృష్ణ, ఆర్.ఐ. రామారావు, ప్రిన్సిపల్ షబానా, డీన్ బేగ్, సి-ఇన్చార్జి ఫణిధర్, కోఆర్డినేటర్ చక్రధర్, నాసా ఇన్చార్జి నానాజీ, ఫిజిక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## జర్నలిస్ట్ చంద్ర కుటుంబానికి దాతల సాయం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్ చంద్ర కుటుంబానికి పలువురు దాతలు స్పందిస్తూ ఆర్థిక సహాయం అందచేశారు. ఇటివల సీటి కేబుల్ జర్నలిస్ట్ కళ్ళేపల్లి చంద్ర ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన విషయం పాటకులకు విధితమే. అవనిగడ్డ ప్రస్ క్లబ్ కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావుకు శుక్రవారం సీనియర్ న్యాయవాది టిడిపి నాయకులు బండే శేషగిరిరావు తన వంతు సాయంగా 5 వేల రూపాయలు, ఎక్సైజ్ (ఎస్.ఇ.బి) సిఐ జి నూకరాజు 4 వేల రూపాయలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్ క్లబ్ సభ్యులు కోట సుబ్బారావు, అల్లపర్తి గోపాలకృష్ణ, చందు శ్రీనివాసరావు, మునేశ్వరరావు,



సింహాద్రి జయరామ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దంత సంరక్షణ సదస్సు, చదరంగం పోటీలు





**విజయవాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు దంత సంరక్షణ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదంతా దంత వైద్యశాల డెంటిస్ట్ డాక్టర్ సి. హెచ్.నారాయణరావుతో విద్యార్థులకు గల దంత సమస్యలు గురించి దంతాలను ఎలా కాపాడుకోవాలి అనే విషయాలు మీద డాక్టర్ చక్కగా వివరించారు. విద్యార్థులు బ్యాక్టీరియా గల చాక్లెట్స్ కేకులు మొదలగున్నవి తిన్న కూడా తిన్నప్పుడు శుభ్రంగా క్లీన్ చేసుకున్నట్లయితే దంతాలకు ఎటువంటి బ్యాక్టీరియా ఏర్పడకుండా ఎక్కువ కాలం మన్నిక ఉంటాయని తెలియజేశారు. చిన్నతనంలో వచ్చే పాల దంతాలు గురించి వాటిని ఏ విధంగా కాపాడుకోవాలి ఆరు సంవత్సరాలు తర్వాత మనకి ముఖ్యమైన దంతాలు ఏర్పడతాయని వాటిని ఎక్కువ కాలం పరిశుభ్రంగా ఉంచినచో ఆరోగ్యంగా ఉంటామని దంతాల యొక్క శుభ్రతను బట్టి మన యొక్క ఆరోగ్యం ఉంటుందని డాక్టర్ విద్యార్థులకు చక్కగా వివరించారు. అందరూ ప్రతిరోజు రెండు పూటలా బ్రష్ చేసుకుని దంతాలను మన్నికగా కాపాడుకున్నచో ఆరోగ్యంగా ఉంటామని దంతాలకు కూడా మంచి ఎక్ససైజ్ అవసరం అవుతుందని ఈ విధంగా జీవితంలో పళ్ళను పరిశుభ్రంగా ఉంచుకున్నచో ఆరోగ్యంగా ఉండి విద్యార్థులు యొక్క భవిష్యత్తు కూడా చక్కగా దిద్దుకోవచ్చని డాక్టర్ వివరించినారు. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థులకు గల అనుమానాలను కూడా డాక్టర్ నివృత్తి చేశారు. ఠాగూర్ గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పరిచి అందరికీ మంచి సలహాలు ఇప్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు కూడా తెలియజేశారు.

శాలువా, జ్ఞాపికతో డాక్టర్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొని వారి యొక్క అనుమానాలను కూడా తొలగించుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులకు అందరికీ కూడా మంచి సూచనలు సలహాలు ఇచ్చినందుకు డెంటిస్ట్ నారాయణరావుకి గ్రంథాలయ అధికారులు రమాదేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. విద్యార్థులు కూడా వారి యొక్క దంత సమస్యలను గురించి పూర్తిగా తెలిసిన తెలియజేసినందుకు డాక్టర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించారు. మెదడుకు పదును పెట్టే ఇలాంటి ఆటలు, ఎలాంటి ప్రయాస లేకుండా చక్కగా ఇంట్లో కూర్చునే బుద్ధికి చురుకుదనం ఇచ్చే ఇలాంటి ఆటలు ఆడటం వల్ల బుద్ధి బాగా పనిచేస్తుంది అని కే.రమాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది వై.ధనలక్ష్మి, డి. రమేష్, కే.రాంబాబు, జే. శంకర్, కుమార్, ఫణి బాబు పాల్గొన్నారు.

### గ్రంథాలయ అభివృద్ధికి

## త్వరలో నిధులు కేటాయింపు

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ



**నందిగామ నవంబర్ 17 మేజర్ న్యూస్ :** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నందిగామ శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ టీ జమలపూర్ణమ్మ, డైరెక్ట్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ ఎస్ దీక్షితులు,కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి ఎఫ్ఎసి ఎం వి డి టి నగేష్ లు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బాల నిర్మాణంలో నూతన బిల్డింగును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగులు బడ్జెట్ ఉన్నందున భవనం వెలుపల ఉన్న మిగులు పనిని పూర్తి చేయించి ఏసీ, కంప్యూటర్స్ పెట్టుటకు తగిన ఉత్తర్వులను త్వరలో ఇవ్వనున్నట్లు తెలియజేసారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సీనియర్ విద్యార్థులకు క్యారమ్స్ పోటీ, జూనియర్స్‌కు రన్నింగ్ పోటీ నిర్వహించడం జరిగినదని స్థానిక గ్రంథాలయ అధికారి షేక్ మస్తాన్ వలి తెలిపారు.

### శ్రీ వాసవి క్షేత్రంలో గల
### శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ ప్రారంభం



**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలో శ్రీ హరిహరసుత అయ్యన్ అయ్యప్ప స్వామి వారి ఉపాలయంలో మండల పూజా కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయని పట్టణ ఆర్య సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు శ్రీ అయ్యప్ప స్వామి వారికి 18 రకముల ద్రవ్యములతో అత్యంత భక్తి శ్రద్ధలతో మహాభిషేకం నిర్వహించారన్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు 41 రోజులు పాటు శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు. కావున అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములు,శివ స్వాములు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు, జల్లూరి రాంబాబు కార్యదర్శి జవాజి నాగు కార్యవర్గ సభ్యులు కాలేపల్లి బంగారం సభ్యులు తుమ్మలపల్లి సుధీర్, పాదుర్తి శీను, మామిడి ఆనంద్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు ఆలపాటి లక్ష్మి ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యవర్గ సభ్యులు కొల్లూరి అపర్ణ, కొల్లిపర గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999